సాక్షి హైదరాబాద్

ఆదివారం । 20 । అక్టోబర్ । 2024



కేన్సర్‌ను జయించా..

కేన్సర్ పేషెంట్లకు వైద్య చికిత్సతో పాటు మానసిక స్థైర్యం అందించాలని సినీతార సోనాలి బింద్రే తెలిపారు. స్క్రీనింగ్ టెస్టులు మరవొద్దని ఆమె సూచించారు. - సిటీప్లస్‌లో



సిటీ చెఫ్.. టేస్ట్‌కి కేరాఫ్..

విభిన్న రకాల వంటకాలకు ప్రసిద్ధి చెందిన మన నగరం అంతర్జాతీయ రుచులకూ కేరాఫ్‌గా మారుతోంది. పాకశాస్త్ర ప్రావీణ్యులకు నిలయంగా వర్ధిల్లుతోంది. - సిటీప్లస్‌లో

వాతావరణం

గరిష్ఠం/కనిష్ఠం
30.0/23.0

నగరంలో ఆదివారం ఆకాశం మేఘావృతమై ఉంటుంది. తేలికపాటి వర్షం కురిసే అవకాశముంది. గరిష్ఠంగా 30, కనిష్ఠంగా 23 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతాయి.





సికింద్రాబాద్‌లో హిందూ సంఘాల ఆందోళన..



ఆందోళనకారులపై లాఠీచార్జ్ చేస్తున్న పోలీసులు





అశోక్ నగర్‌లో గ్రూప్–1 అభ్యర్థులతో కలిసి ధర్నాలో పాల్గొన్న బండి సంజయ్

అట్టుడికిన సిటీ

అశోక్‌నగర్‌లో గ్రూప్–1 అభ్యర్థుల ఆందోళన

- సెక్రటేరియట్ ముట్టడికి కేంద్ర మంత్రి బండి సంజయ్ యత్నం
- ముత్యాలమ్మ ఆలయ ఘటనపై బంద్‌కు హిందూ సంఘాల పిలుపు

సాక్షి, సిటీబ్యూరో: భాగ్యనగరం అట్టుడికింది. ఆందోళనలు, ధర్నాలు, ముట్టడి, బంద్ పిలుపులతో నగరం గరం గరంగా మారింది. ఎక్కడికక్కడ ర్యాలీలు, ఆందోళనలు చేపట్టడంతో పోలీసులకు చుక్కలు కనిపించాయి. ఆందోళనకారుల అరెస్టులు, లాఠీచార్జ్‌లతో శనివారం నగరంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. జీఓ నం–29ను రద్దు చేయాలని గ్రూప్–1 అభ్యర్థుల మూడు రోజులుగా అశోక్‌నగర్‌లో ఆందోళన చేస్తున్న సంగతి తెలిసిందే. కేంద్ర మంత్రి బండి సంజయ్, పలువురు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు అభ్యర్థులకు మద్దతు తెలపడంతో ఆందోళన తీవ్రతరమైంది. ఈ సందర్భంగా నిర్వహించిన సెక్రటేరియట్ ముట్టడి తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. అభ్యర్థులను, మంత్రిని పోలీసులు నిలువరించడంతో అశోక్‌నగర్ చౌరస్తాలో రోడ్డుపై బైఠాయించారు. దీంతో అశోక్‌నగర్ చౌరస్తా నుంచి ఇందిరాపార్కు చౌరస్తా వరకు పూర్తిగా ట్రాఫిక్ స్తంభించిపోయింది. సెక్రటేరియట్ ముట్టడికి వెళ్తున్న క్రమంలో బీజేపీ, బీఆర్‌ఎస్ నేతల మధ్య తీవ్ర వాగ్వాదం తోపులాట జరగడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు జోక్యం చేసుకోవడంతో వివాదం సద్దుమణిగింది.

సికింద్రాబాద్ బంద్‌లో లాఠీచార్జ్..

కుమ్మరిగూడ ముత్యాలమ్మ దేవాలయంలో అమ్మవారి విగ్రహ ధ్వంసాన్ని నిరసిస్తూ శనివారం పలు హిందూ సంఘాలు ఇచ్చిన సికింద్రాబాద్ బంద్‌లో ఉద్రిక్తత నెలకొంది. సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి దేవాలయం వద్ద నుంచి వేలాది మంది ర్యాలీగా బయలుదేరారు. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌తో పాటు వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్, హిందూవాహిని, బీజేపీ తదితర సంస్థలకు చెందిన ఆందోళనకారులతో కలిసి మహంకాళి దేవాలయం వద్ద బైఠాయించి హనుమాన్ చాలీసా చదివి అక్కడి నుంచి బాటా వరకు ర్యాలీలో పాల్గొన్నారు. ఆందోళనకారులు చెప్పులు, రాళ్లు, కుర్చీలు విసరడంతో పోలీసులు లాఠీచార్జ్ చేశారు. లాఠీచార్జిలో నలుగురు యువకులకు తలలు పగిలి గాయాలు కాగా ఓ యువకుడి చేయి విరిగిపోయింది. బంద్, ర్యాలీలతో సికింద్రాబాద్‌లో టెన్షన్ వాతావరణం నెలకొంది.

స్వచ్ఛందంగా షాపులు మూసిన వ్యాపారులు



రాంగోపాల్‌పేట్: కుమ్మరిగూడ ముత్యాలమ్మ దేవాలయ ఘటనను నిరసిస్తూ హిందూ సంఘాలు ఇచ్చిన బంద్ శనివారం ప్రశాంతంగా సాగింది. వ్యాపారులు తమ దుకాణాలను స్వచ్ఛందంగా మూసివేసి మద్దతు పలికారు.



సికింద్రాబాద్‌లో రహదారిపై బైఠాయించిన ఎంపీ ఈటల

అది చిరుతపులి కాదు.. అడవి పిల్లి

నిర్ధారించిన అటవీశాఖ అధికారులు



అడవి పిల్లి గుర్తులను పరిశీలిస్తున్న అటవీ శాఖ అధికారులు

మియాపూర్: మియాపూర్‌లో కనిపించింది. చిరుతపులి కాదని.. అది అడవి పిల్లి అని అటవీశాఖ అధికారులు తేల్చారు. దీంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. శుక్రవారం రాత్రి మియాపూర్ మెట్రో స్టేషన్ సమీపంలో చెట్ల పొదల్లో చిరుతపులి సంచరిస్తున్నట్లు మాధ్యమాల్లో వీడియో వచ్చిన విషయం విదితమే. ఓ నిర్మాణరంగ కార్మికుడు వీడియో తీసి భవన యజమానికి పంపించడంతో ఆయన మియాపూర్ పోలీసులకు సమాచారం అందించారు. మియాపూర్ సీఐ క్రాంతి కుమార్ అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. మియాపూర్ మెట్రో స్టేషన్ చుట్టుపక్కల కాలనీలలో పోలీస్ సిబ్బంది అటవీశాఖ అధికారులు చిరుతపులి ఆనవాళ్లను సేకరించే ప్రయత్నాలు చేశారు. సమాచారం అందుకున్న శంషాబాద్ ఫారెస్ట్ డివిజన్ అధికారి విజయ్ ఆనంద్, మేడ్చల్ ఫారెస్ట్ డివిజన్ అధికారి జానకీరాం ఘటనా స్థలాన్ని శనివారం పరిశీలించి అసలు విషయం తేల్చారు. వీడియోలో కనిపించింది చిరుతపులి కాదని.. అది అడవి పిల్లి అని వారు తెలిపారు. సమీప ప్రాంత ప్రజలు భయపడాల్సిన పని లేదని భరోసా ఇచ్చారు.

హెచ్‌ఎండీఏ ఉద్యోగిపై సస్పెన్షన్ వేటు

సాక్షి, సిటీబ్యూరో: సామాజిక మాధ్యమాల్లో నకిలీ జీఓను విస్తృతంగా పంపిణీ చేసిన ఉదంతంలో అరెస్టయిన హెచ్‌ఎండీఏ బుద్ధపూర్ణిమ ప్రాజెక్టు ఉద్యోగి జి.రవీందర్‌రెడ్డిపై సస్పెన్షన్ వేటు పడింది. కామారెడ్డి జిల్లా రెవెన్యూ విభాగంలో పని చేస్తున్న రవీందర్ రెడ్డి డిప్యూటేషన్‌పై హెచ్‌ఎండీఏకు బదిలీ అయ్యారు. ప్రస్తుతం సీనియర్ అసిస్టెంట్‌గా బుద్ధపూర్ణిమ ప్రాజెక్టులో విధులు నిర్వర్తిస్తున్నారు. మేడ్చల్, రంగారెడ్డి జిల్లాలకు సంబంధించి భూములు నిషేధిత జాబితాలో ఉన్నట్లు (పీఓబీ) జీఓ 22ఏను రవీందర్‌రెడ్డి ట్విటర్‌లో సర్క్యులేట్ చేసినట్లు పోలీసులు గత నెలలో గుర్తించారు. ఈ మేరకు సైఫాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. ఈ నేపథ్యంలో హెచ్‌ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ సదరు ఉద్యోగిని సస్పెండ్ చేశారు. ఎలాంటి విచారణ లేకుండానే అరెస్టయిన కొన్ని గంటల వ్యవధిలోనే రవీందర్‌రెడ్డిపై కమిషనర్ సస్పెన్షన్ వేటు వేయడం పట్ల ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనల మేరకు ప్రభుత్వ ఉద్యోగి ఏదైనా కేసులో అరెస్టై 48 గంటల పాటు పోలీస్ కస్టడీలో ఉన్న సందర్భాల్లో మాత్రమే సస్పెండ్ చేయాలి. కానీ.. అందుకు విరుద్ధంగా ఉదయం 3.30 గంటల సమయంలో అరెస్టై సాయంత్రం 4 గంటలకు బెయిల్‌పై బయటకు వచ్చిన ఉద్యోగిపై సస్పెన్షన్ వేటు వేయడం అన్యాయమని హెచ్‌ఎండీఏ ఉద్యోగ సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. పోలీసులు సైతం ఉన్నతాధికారులకు రాతపూర్వకంగా ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే ఒక ప్రభుత్వ ఉద్యోగిని ఎలా అదుపులోకి తీసుకుంటారని ప్రశ్నిస్తున్నారు.

పైసల్లేక.. పనులు సాగక..

ముందుకు సాగని ఎస్సార్‌డీపీ

- నత్తనడన ఆరు పనులు
- ఆరాంఘర్, ఉప్పల్ తదితర ప్రాంతాల్లో..

పూర్తికాని పనులు
నిర్ణీత వ్యవధిలో పూర్తికాని పనులు..

- రెండోదశ శిల్పా లే ఔట్
- ఫలక్‌నుమా ఆర్‌ఓబీ
- నల్లగొండ చౌరస్తా– ఒవైసీ జంక్షన్ ఫ్లై ఓవర్
- శాస్త్రిపురం ఆర్‌ఓబీ
- ఆరాంఘర్–జూపార్క్ ఫ్లై ఓవర్
- ఉప్పల్ ఫ్లై ఓవర్

కేబీఆర్ పార్కు వద్ద పనులకూ నిధులు కావాలి

కేబీఆర్ పార్క్ చుట్టూ పలు ఫ్లై ఓవర్లు, అండర్‌పాస్‌ల నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.826 కోట్లు మంజూరు చేసింది. అవి కూడా రావాల్సి ఉంది.

సాక్షి, సిటీబ్యూరో: బల్దియా ఖజానాలో నిధుల్లేక సాధారణ నిర్వహణ పనులతో పాటు పలు ప్రాజెక్టుల పనులు కూడా ముందుకు సాగడం లేదు. వ్యూహాత్మక రహదారుల పథకం (ఎస్సార్‌డీపీ)లో భాగంగా మొదటి దశలో దాదాపు 35 పనులు పూర్తయి, పలు ఫ్లై ఓవర్లు, అండర్‌పాస్‌లు తదితరమైనవి అందుబాటులోకి వచ్చాయి. కానీ.. ఆరు పనులు మాత్రం ఇంకా పూర్తి కాలేదు. ప్రాజెక్టు చేపట్టినప్పుడు పనులకు నిధుల కొరత లేకుండా ఉండేందుకు బాండ్ల ద్వారా నిధుల సేకరణ, బ్యాంకు రుణాలు వంటివి చేశారు. తీసుకున్న అప్పులకు కట్టాల్సిన ఈఎంఐల చెల్లింపులే తిప్పలు పడి చెల్లిస్తున్నారు. జీహెచ్‌ఎంసీ ఆదాయాన్ని పరిగణనలోకి తీసుకుంటే చేయగలిగినంత మేర అప్పులు చేశారు. తీసుకున్న వాటిని చెల్లించడానికే అష్టకష్టాలు పడుతున్న జీహెచ్‌ఎంసీ కొత్తగా అప్పులు చేసే పరిస్థితి లేదు. దీంతో పురోగతిలో ఉన్న ఆరు పనులు నత్తనడకన సాగుతున్నాయి. నిధుల లేమితో పాటు కొన్ని ప్రాంతాల్లో స్థానిక సమస్యలూ ఉన్నాయి.

రూ.1,000 కోట్లు అవసరం..

కుంటుతున్న ఈ పనులు పూర్తి చేసేందుకు దాదాపు రూ.200 కోట్లు కావాలి. ఇక రోడ్ల నిర్మాణంతో సహ ఇంజినీరింగ్ నిర్వహణ పనులు తదితరాలకు మరో రూ. 800 కోట్లు కావాలి. వెరసీ.. ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలి ఉన్న దాదాపు ఆర్నెల్ల కాలానికి ఈ నిధులు అవసరం. సీఆర్‌ఎంపీలో భాగంగా ఉన్న ప్రధాన రహదారుల నిర్వహణకు ఈ సంవత్సరాంతం వరకు పెద్దగా నిధుల అవసరం లేకున్నా, డబ్బులు లేనిదే ఇతరత్రా పనులు జరిగే పరిస్థితి లేదు. చాలా ప్రాంతాల్లో రోడ్లు దెబ్బతిన్నా ప్యాచ్‌వర్క్స్ పనులు సైతం చేయలేని దుస్థితిలో ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయించిన నిధులను విడుదల చేస్తేనో, లేక ప్రత్యేకంగా ఆర్థిక సహాయం చేస్తేనో పనులు జరగనున్నాయి. ప్రభుత్వం విడుదల చేయగలదన్న ఆశావహ దృక్పథంతో జీహెచ్‌ఎంసీ అధికారులు ఎదురు చూస్తున్నారు.



అసంపూర్తి దశలో నల్లగొండ చౌరస్తా- ఒవైసీ జంక్షన్ ఫ్లై ఓవర్

ఫ్లైట్.. రైట్ రైట్

హైదరాబాద్ నుంచి పెరిగిన జాతీయ, అంతర్జాతీయ సర్వీసులు



- కొత్తగా మరిన్ని నగరాలకు కనెక్టివిటీ
- 69 నుంచి 76 నగరాలకు విస్తరించిన డొమెస్టిక్ ఫ్లైట్స్
- ఇంటర్నేషనల్ కనెక్టివిటీ సైతం విస్తరణ

ఇంటర్నేషనల్ కనెక్టివిటీ విస్తరణ..

హైదరాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ప్రస్తుతం 18 అంతర్జాతీయ నగరాలకు విమాన సర్వీసులు రాకపోకలు సాగిస్తున్నాయి. రోజుకు 15 వేల మందికి పైగా ప్రయాణం చేస్తున్నారు. ఈ ఏడాది కొత్తగా జర్మనీకి సర్వీసులు ప్రారంభమయ్యాయి. లుఫ్తాన్సా ఎయిర్‌లైన్స్ సర్వీసులు వారానికి 5 చొప్పున హైదరాబాద్ నుంచి ఫ్రాంక్‌ఫర్ట్‌కు నడుస్తున్నాయి. ప్రయాణికుల రద్దీ అత్యధికంగా ఉండే బ్యాంకాక్, రియాద్, జెద్దా, తదితర నగరాలకు సర్వీసులు పెరిగాయి. ఈ ఏడాది చివరి వరకు మరిన్ని నగరాలకు కొత్తగా సర్వీసులు ప్రారంభం కానున్నట్లు సమాచారం. న్యూయార్క్, శాన్ ఫ్రాన్సిస్కో, డల్లాస్, మెల్‌బోర్న్, సిడ్నీ, పారిస్, ఆమ్‌స్టర్‌డ్యామ్ తదితర నగరాలకు కొత్తగా సర్వీసులు అందుబాటులోకి రానున్నాయి. హైదరాబాద్ నుంచి ప్రస్తుతం దుబాయ్, సింగపూర్, అబుదాబి, లండన్ నగరాలకు ప్రయాణికుల రాకపోకలు ఎక్కువగా ఉన్నాయి.

సాక్షి, సిటీబ్యూరో: ఫ్లైట్ కనెక్టివిటీ విస్తరిస్తోంది. హైదరాబాద్ నుంచి మరిన్ని కొత్త నగరాలకు విమాన సర్వీసులు పెరిగాయి. కొద్ది రోజుల క్రితం హైదరాబాద్ నుంచి 7 ప్రధాన నగరాలకు విమాన సర్వీసులు ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ నగరాలకు సైతం కనెక్టివిటీ క్రమంగా పెరుగుతోంది. దేశంలోని ఉత్తర, దక్షిణాది రాష్ట్రాలకు హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం ప్రధాన ముఖద్వారం కావడంతో ప్రయాణికుల రాకపోకలు గణనీయంగా పెరిగాయి. దీంతో ఎప్పటికప్పుడు ప్రయాణికుల డిమాండ్ మేరకు కొత్త నగరాలకు సర్వీసులను విస్తరించేందుకు పలు ఎయిర్‌లైన్స్ సంస్థలు ఆసక్తి చూపుతున్నాయి.

10 రోజుల్లోనే 7 కొత్త సర్వీసులు

దేశంలోని అన్ని ప్రధాన నగరాలకు హైదరాబాద్ నుంచి విమాన సర్వీసులు అందుబాటులో ఉన్నాయి. గత నెలలో కేవలం 10 రోజుల్లో 7 కొత్త సర్వీసులను ప్రారంభించారు. హైదరాబాద్ నుంచి రాజ్‌కోట్, అగర్తలా, జమ్మూ, కాన్పూర్, అయోధ్య, ప్రయాగ్‌రాజ్, ఆగ్రా నగరాలకు సర్వీసులు అందుబాటులోకి వచ్చాయి. కొత్త సర్వీసుల్లో ఆక్యుపెన్సీ సైతం సంతృప్తికరంగా ఉన్నట్లు ఎయిర్‌పోర్ట్ వర్గాలు తెలిపాయి. రాజ్‌కోట్‌కు ప్రతిరోజూ ఫ్లైట్ సర్వీసును ఏర్పాటు చేశారు. అగర్తలాకు వారానికి 3 సర్వీసులు నడుస్తున్నాయి. జమ్మూ కశ్మీర్‌కు ప్రారంభించిన విమాన సర్వీసులకు పర్యాటకుల నుంచి అనూహ్య ఆదరణ లభిస్తున్నట్లు అధికారులు తెలిపారు. హైదరాబాద్ నుంచి జమ్మూకు వారానికి మూడు సర్వీసుల చొప్పున రాకపోకలు సాగిస్తున్నాయి. దీంతో డొమెస్టిక్ కనెక్టివిటీ 69 నుంచి 76 నగరాలకు పెరిగినట్లు ఎయిర్‌పోర్ట్ వర్గాలు పేర్కొన్నాయి.

నిత్యం 60 వేల మంది ప్రయాణం..

- ప్రస్తుతం ప్రతిరోజూ సుమారు 60 వేల మంది దేశంలోని వివిధ నగరాలకు రాకపోకలు సాగిస్తుండగా.. ఢిల్లీ, బెంగళూర్, చెన్నై, కోల్‌కతా నగరాలకు ఎక్కువ మంది ప్రయాణం చేస్తున్నారు.
- గోవా, విశాఖ, కొచ్చిన్, తిరుపతి, అహ్మదాబాద్ నగరాలకు సైతం హైదరాబాద్ నుంచి ప్రయాణికుల రాకపోకలు ఎక్కువగా ఉన్నాయి.

అయోధ్యకు పెరిగిన భక్తులు..

బాలరాముడు కొలువుదీరిన అయోధ్య రామ జన్మభూమి ఆలయానికి నేరుగా రాకపోకలు సాగించేందుకు విమాన సర్వీసులు లేకపోవడంతో నగర వాసులు తీవ్రంగా ఇబ్బందులకు గురయ్యారు. రైళ్లలో రద్దీ, సుదీర్ఘమైన ప్రయాణ సమయంతో ఒక్క అయోధ్య పర్యటనకే కనీసం మూడు నాలుగు రోజుల పాటు కేటాయించాల్సి వచ్చేది. మందిరం ప్రారంభించిన తర్వాత అన్ని వైపుల నుంచి భక్తుల రద్దీ పోటెత్తింది. కానీ ఇందుకనుగుణంగా ప్రయాణసదుపాయాలు మాత్రం విస్తరించలేదు. గత నెల 27వ తేదీ నుంచి సర్వీసులు ప్రారంభమయ్యాయి. అయోధ్యతో పాటు భక్తులు ఎక్కువగా రాకపోకలు సాగించే ప్రయాగ్‌రాజ్‌కు కూడా గత నెలలోనే విమాన సర్వీసులు ప్రారంభమయ్యాయి. పర్యాటకుల డిమాండ్ ఎక్కువగా ఉన్న ఆగ్రాకు సైతం గత నెల 28 నుంచి సర్వీసులు అందుబాటులోకి వచ్చాయి.

పుస్తకాలు చదివే సంస్కృతి పెరగాలి: మంత్రి జూపల్లి

డిసెంబర్ 19 నుంచి 29 వరకు బుక్‌ఫెయిర్



బుక్‌ఫెయిర్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న మంత్రి జూపల్లి తదితరులు

సాక్షి, సిటీబ్యూరో: పుస్తకాలు చదివే సంస్కృతి మరింత పెరగాలని తెలంగాణ సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శనివారం తన క్యాంప్‌ఆఫీస్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 37వ హైదరాబాద్ బుక్‌ఫెయిర్ పోస్టర్‌ను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ బుక్ ఫెయిర్ సమాజంలో పుస్తక పఠన సంస్కృతిని పెంపొందిస్తోందని అభినందించారు. ఈ ఏడాది డిసెంబర్ 19 నుంచి 29 వరకు 10 రోజుల పాటు ఎన్టీఆర్ స్టేడియంలో జరిగే పుస్తక ప్రదర్శనకు ప్రభుత్వం నుంచి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. పుస్తక ప్రియులు, విద్యార్థులు, రచయితలు పాల్గొని ప్రదర్శనను విజయవంతం చేయాలని కోరారు. బుక్‌ఫెయిర్ అధ్యక్షుడు యాకూబ్, జనరల్ సెక్రటరీ వాసు మాట్లాడుతూ.. సందర్శకులకు, రచయితలకు, స్టాళ్ల నిర్వాహకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. సుమారు 250కి పైగా జాతీయ, అంతర్జాతీయ పబ్లిషర్లు పాల్గొంటారన్నారు. 10 లక్షల మందికి పైగా సందర్శించే అవకాశం ఉందన్నారు. విద్యార్థులకు ఉచిత ప్రవేశం ఉంటుందన్నారు. కోశాధికారి నారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు కె. బాల్‌రెడ్డి, శోభన్‌బాబు, జాయింట్‌సెక్రటరీలు కె. సురేశ్, ఎం.సూరిబాబు పాల్గొన్నారు.

మా ముందు హాజరై వివరణ ఇవ్వండి

హెచ్‌ఎండీఏ కమిషనర్, డైరెక్టర్‌కు హైకోర్టు నోటీసులు

సాక్షి, హైదరాబాద్: ఓ భవన నిర్మాణ అనుమతికి సంబంధించి తాము ఇచ్చిన ఆదేశాలను ఎందుకు పాటించలేదో చెప్పాలని హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్‌ఎండీఏ) కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, హెచ్‌ఎండీఏ ప్లానింగ్ విభాగం డైరెక్టర్ కె.విద్యాధర్‌ను హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు దాఖలైన కోర్టు ధిక్కరణ కేసులో నోటీసులు జారీ చేసింది. నవంబర్ 22న విచారణకు హాజరై వివరణ ఇవ్వాలని స్పష్టం చేసింది. ఈ సందర్భంగా అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేసింది. దుండిగల్ మున్సిపాలిటీలోని దొమ్మరపోచంపల్లి గ్రామంలో 40 అడుగుల వెడల్పుతో లోపలి రహదారికి ఆనుకొని నిర్మిస్తున్న భవన నిర్మాణ అనుమతులను పునః పరిశీలించాలని గతంలో కోర్టు ఆదేశించినా అధికారులు ఉద్దేశపూర్వకంగా పట్టించుకోవడం లేదంటూ అక్షయ డెవలపర్స్ హైకోర్టులో ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై జస్టిస్ టి.వినోద్‌కుమార్ విచారణ చేపట్టారు. తదుపరి విచారణకు హాజరై వివరణ ఇవ్వాలని ప్రతివాదులను ఆదేశిస్తూ, విచారణ వాయిదా వేశారు.

మూసీ నదికి ఇరువైపులా రిటైనింగ్ వాల్ కట్టండి

సాక్షి, సిటీబ్యూరో/లంగర్‌హౌస్: పేదల ఇళ్లు కూల్చకుండా మూసీకి ఇరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మించాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. పేదల జీవితాలంటే తమాషాగా ఉందా! అని ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆయన మూసీ పరీవాహక ప్రాంతంలోని లంగర్‌హౌస్ రాందేవ్‌గూడ, పద్మానగర్, అంబేద్కర్‌నగర్, డిఫెన్స్ కాలనీ, రాజీవ్‌గాంధీ నగర్ కాలనీల్లో పర్యటించారు. పేదలకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ మూసీ సుందరీకరణ పేరుతో పేద ఇళ్లను కూల్చివేస్తామంటే సహించేది లేదన్నారు. మూసీ పరీవాహక ప్రాంతాల్లో నివాసముంటున్న పేద ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలతో రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వమే శామీర్ పేట, కుత్బుల్లాపూర్ నుంచి మొదలు డ్రైనేజీ వాటర్‌ను మూసీలో కలుపుతోందన్నారు. డ్రైనేజీ మళ్లింపు, డైవర్షన్ లేకుండా లక్షల కోట్లు ఖర్చుపెట్టినా మూసీ సుందరీకరణ సాధ్యం కాదన్నారు.

ముందుగా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపర్చాలని, పైపులైన్లు నిర్మించి, ప్రత్యామ్నాయ వ్యవస్థను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఏళ్లకేళ్లు కాయాకష్టం చేసి ఇటుకా.. ఇటుకా పేర్చి ఇళ్లు కట్టుకుంటే.. ఇప్పుడు పేదల ఆవాసాలను కూల్చివేయడం అన్యాయమన్నారు. ప్రాణాలకు తెగించైనా కూల్చివేతలను అడ్డుకుంటామన్నారు. గతంలో కేసీఆర్ మూసీ నదిని కొబ్బరి నీళ్లతో నింపుతామని ప్రకటించి అడ్రస్ లేకుండా పోయారని, ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి మూసీ సుందరీకరణ పేరుతో ఇళ్ల కూల్చివేతకు సిద్ధమయ్యారని దుయ్యబట్టారు. ముందుగా బుల్డోజర్లు తమపైకి తీసుకొచ్చి.. అప్పుడు పేదల ఇళ్లను కూల్చివేయాలని కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. మూసీ బాధితులకు అండగా ఉండేందుకు ఈ నెల 25న ఇందిరా పార్కు వద్ద ధర్నా చేపడుతున్నామని తెలిపారు. తమను జైలులో వేసినా వెనక్కి తగ్గబోమని ఉద్ఘాటించారు. కిషన్‌రెడ్డి వెంట మాజీ కార్పొరేటర్ ఉదయ్‌కుమార్, అమర్‌సింగ్, హైదరాబాద్ పార్లమెంట్ కన్వీనర్ ఇంద్రసేనారెడ్డి, నాగేంద్ర ప్రకాష్‌రెడ్డి తదితరులున్నారు.

పేదల జీవితాలతో కాంగ్రెస్ సర్కారు చెలగాటం

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



మూసీ బాధితులతో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

సాక్షి సండే క్లాసిఫైడ్స్

FLAT FOR SALE
- 2BHK, 936 Sq.ft,
- 43.5 sq.yards UDS,
- Car Parking, North Face
- Flat No: 302,
- Simhadri Tower's At Madhavi Nagar, KPHB
- Two sides 30' Roads

Ph: 90141 35437
Timings: 10Am to 7:00p.m.

Real Estate

■ వట్టినాగులపల్లి, శంకర హిల్స్ కాలనీ, ఈదులనాగులపల్లి, గౌతమీనగర్, మహారాజ పేట, గౌతమీనగర్ (ఫేజ్-2)లో ప్లాట్స్ కావలెను. ఫోన్: 7032116353, 9885949834 [HA-802]

■ విజయవాడ హైవేలో 5Lలో ప్లాట్ కావలెను. కూకట్‌పల్లి - షాపూర్ నగర్ మధ్యలో ఎక్కడైనా 1BHK/ పెంట్ హౌస్ ఫ్లాట్/ ప్లాట్ 10L లో కావలెను. 9949643105. డైరెక్ట్. [HA-16413]

■ గుంటూరు సిటీలో గోరంట్ల, లాం, JKC రోడ్, ఇన్నర్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజ, మంగళగిరి, తాడికొండ రాజధానిలోని ప్లాట్లు అమ్మదలచినవారు సంప్రదించండి. 9948779955 [G-9386]

■ 13,499/- కే గ॥ HMDA అప్రూవ్డ్ కొంగరకలాన్ ఫాక్స్ కాన్ కేయిన్స్ TCS ఏరోస్పేస్ దగ్గర్లో న్యూవెంచర్‌లో ప్లాట్లు. ఫోన్ : 8309376230 [SCA24000409]

FLAT FOR SALE

■ అమ్మదానికి ఫ్లాట్ ఆసిఫ్ నగర్ వద్ద 3వ అంతస్తులో 2BHK ఫ్లాట్, గాంధీ విగ్రహం ఎదురుగా, లిఫ్ట్ & కార్ పార్కింగ్ సౌకర్యం. ఫోన్: 9849261602 [HA-98806]

■ Vanastalipuram Hills Colony Sri Vanasthali Homes 2nd Flr 1050 sft 8 Yrs Old Lift, Car Park. Cont: 7382199471 [SCA2400440]

■ Himayat Nagar Rs.8500/- Sft New Under Construction Fifth Floor 2BHK (1100) 3(1500) 4(2600), Possession Three Months. Ph: 7207853343 [HA-98792]

■ 2BHK Flat for Sale 1000 Sft North Face Cupboards, Lift, CC Cameras Available Dilsukhnagar Ph : 9885202404 [H-10869]

■ Kondapur 3BHK Flat E/F @SMR Vinay iconia Stanley A. 2440sft 9th floor, Gated Comm, 2Car Parking, @ 2.55Crore. Genuine buyers Call:9246349123 [HA-14731]

■ Bumper Festival offer-2/3 BHK HMDA RERA Flats in Kuntloor near Hayathnagar. Possession in 6 months. 9440632043 [SCA24000376]

■ Attapur: Auckland Residency Apartment, PVNR Pillar No-172, East Facing, Semi furnished 2 BHK (1161 S.ft) flat. 100% as per Vastu, Ready to Occupy, 24 Hours water, DG Power backup. ✆ 72078 99854 / 98855 88304 [B-4506]

■ Apartments with 15 units 2 BHK Flats with total builtup area of 15700 Sq.ft Sale near Taj hotel in Tirupati. Useful for home stay Accomdations for Immediate possession. Interested buyers. Pls Cont: 9392174441, 8179070775 [T-3215]

HOUSE FOR SALE

■ హయత్‌నగర్, మునగనూరు బ్యాంక్ కాలనీలో 200 చ॥గ॥ S/F 1600 SFT కొత్త ఇల్లు అమ్మకానికి కలదు. త్రాగునీరు, డ్రైనేజి కూడా కలదు. కేవలం 95L. 9849688626 [HA-2949]

■ Premavathi Pet, Rajendranagar 109.25 Sq.Yards House For Sale, near Attapur Piller No.294, Ph: 9849343386/ +966564563613 [HA-801]

■ Shamshabad Velankanni Nagar (Behind Infant Jesus School) 267 Sqyds G+3 building, (N/F) 7700 Sft. 9704163542 [SCA24000411]

■ 168 Sq.yds G+1, W/F, Independent House, Ananthaveni Nagar, Cricket Ground, Vanasthalipuram. Ph: 984940 1891, 9700515521, +1 704-615-9893 [HA-2946]

LAND FOR SALE

■ 45 ఎకరాల వ్యవసాయ భూమి అమ్మకమునకు కలదు. సూర్యాపేటకి 21 కి.మీ. దూరంలో గడ్డిపల్లి గ్రామం, గరిడేపల్లి మండలం. 9697996996, 6305404711 [SCA24000429]

■ Rs. 7600 గజం (రేటు తగ్గించబడును) 100 అడుగుల మెయిన్ రోడ్‌కి 3వ ప్లాటు 240 గజాల ప్లాటు అమ్మబడును @ మహేశ్వరం DTCP అప్రూవల్ 9966521191 [SCA24000418]

■ శ్రీశైలం హైవే తలకండపల్లి మండలం, తలకండపల్లి గ్రామం, రంగారెడ్డి జిల్లా 8 ఎకరాల భూమి అమ్మకానికి కలదు. ఫోన్ : 7416571239 [HA-16112]

LEASE

■ Balanagar Main Road: Commercial Space Lease, Ground + 3 Floors, 2 Lifts. Suitable for Banks, (Already built with Strong room & Locker room), Mnc's, Super Markets, Shopping Malls. Each Floor 4500 Sft. Cont: 9395559999, 9966621349 [SCA24000446]

LEASE COMMERCIAL

■ 500sft గల 1 షట్టర్ లీజ్‌కు ఇవ్వబడును. సౌత్ ఇండియన్ రెస్టారెంట్/ఫాస్ట్ ఫుడ్/ఐస్ క్రీమ్ షాప్ కొరకు సుదర్శన్ కాంప్లెక్స్ ఆర్టీసీ క్రాస్ రోడ్డు. Ph: 9908111217 [H-98733]

PLOT FOR SALE

■ పెద్దఅంబర్‌పేట్ 800 చ॥గ॥ ప్లాట్ 2 రోడ్లతో E/W, కాంపౌండ్ వాల్, బోర్, షెడ్డుతో అమ్మబడును. LRS Paid. హైవే 250 మీ., ORR-1 కి.మీ. గోదాములు, వేర్‌హౌస్‌కి అనువైన స్థలం. ఫోన్: 9100318928 [SCA24000426]



■ గజం కేవలం 2500/- మాత్రమే. రామోజీ ఫిలిం సిటీ, ఇండస్ట్రియల్ పార్క్ దగ్గరలో అన్ని డెవలప్‌మెంట్స్‌తో ప్లాట్లు అమ్మకానికి కలవు. ఫోన్: 8919577389 [HA-8201]

■ కేవలం 3,59,000 వేలకే 121 గజాలు ప్లాట్, యాదగిరిగుట్ట దగ్గరలో, నెమల, స్పాట్ రిజిస్ట్రేషన్‌పై 3gr బంగారం ఉచితం. మీ పెట్టుబడి డబుల్ గ్యారంటీ. 24 months EMI. 7842408719 [HA-10000]

■ మాల్కాజ్‌గిరి 50 గజాలు రిజిస్ట్రేషన్ ప్లాట్ Rs. 16,00,000/- మాత్రమే. మంజీరా వాటర్, కరెంట్ కలదు. క్లియర్ టైటిల్, స్పాట్ రిజిస్ట్రేషన్. Ph: 9121599325 [HA-15296]

■ JBINFRA విజయవాడ హైవే చౌటుప్పల్ & సాగర్ హైవే ఆదిభట్ల HMDA ప్లాట్స్ 13,000/-- 20,000/- Rambabu. 9989584648 [SCA24000407]

■ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే బీబీ నగర్ టౌన్, AIMS అతి సమీపంలో HMDA & RERA అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్లు కలవు. గే.క॥, ఆల్ డె॥, స్పాట్ రిజి॥, బ్యాంకు లోన్, ఫ్రీ సైట్ విజిట్. ఫోన్ 9989032598 [HA-4403]

■ VJA, రాజధాని అమరావతి, మంగళగిరి, గన్నవరం, బెంజిసర్కిల్‌కి 5 కి.మీ., బందరు రోడ్డు, నున్న నూజివీడు రోడ్డు కంచికచర్లలో DTCP, AP CRDA ప్లాట్స్ చ॥గ॥ 1,900/- నుండి 12,900/- ఇళ్ళ మధ్యలో ఇళ్ళ ప్లాట్స్. సంప్ర: 93985 76997 [B-93]

■ యాదగిరిగుట్ట, వంగపల్లిలో గేటెడ్ కమ్యూనిటీ యందు బ్యాంకు లోన్ సౌకర్యంతో ఓపెన్ ప్లాట్లు కలవు. రీసార్ట్స్, స్విమ్మింగ్ పూల్, పార్క్, అన్ని వసతులతో. Ph: 8106340199 [HA-14723]

■ Farm Plots@2250/-per yd @ Near Balanagar, Bangalore high way, DTCP Norms, Fruit plantation, Red soil GTD Community. Ph: 9652860980 [HA-33141]

Services

CATERING

■ మెషిన్ మేకింగ్ చపాతీ, పూరి (చపాతీ కాల్చినవి/ పచ్చివి & పూరి పచ్చివి) క్యాంటీన్, క్యాటరింగ్, హాస్టల్‌లకు సప్లై చేయబడును. ఫోన్: 7396798623 [SCA24000430]

SHOP FOR SALE

■ మంచిరన్నింగ్‌లో ఉన్న ఎకో సాల్వెంట్ ప్రింటింగ్ క్రొత్తయూనిట్ అమ్మబడును.(అద్దెషాపు)ప్రింటర్ లామినేషన్, మగ్ టీషర్ట్& స్టిక్కర్ కటింగ్ మెషిన్స్, 5kv Ups, AC, 4 కంప్యూటర్లు. ✆ 79894 88543 [H-1798]

BUSINESS SERVICE

■ మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. ఫోన్:9100329739 [800515]

BUSINESS OFFER

■ మీ బంగారం బ్యాంకుల్లో గానీ మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్న. మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. ఫోన్: 9398709618 [H-796641]

■ Business Owners/ StartUps/ MSMEs/ SMEs/ Services/ Products/ Brands/ Leads & Sales, Improve Business, Funding, Govt grants, free seminar, www.brandindia.com, 9908981464 [SCA2400439]

■ Kapil properties Invest 48 lakhs earn monthly returns 48000/- up to 25 months After that 27000/- ROI for 20 years Kapil business park (WTC) Krishna- 6300883718 [HA-158]

CHITS & DEPOSITS

■ కపిల్ చిట్స్ (Since 44yrs) లో 10, 25, 30 లక్షలు, 50 లక్షలు & 1 కోటి రూపాయల చిట్స్ కలవు. వేకెంట్ చిట్స్ ఇప్పించబడును. Ph: 8464919899 [HA-10868]

INSURANCE

■ స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్‌లో కొత్త పాలసీ కోసం ఫోన్ చేయండి లేదా ఏజెంట్‌గా చేరడానికి సంప్రదించండి. ఫోన్: 9000543747 [HA-14733]

■ SBI Life:- GUARANTEED INCOME (PENSION) Upto 100 years & 1 Crore Financial protection for your Wife & Kids & Health insurance policy Call: 9398143903 [H-804873]

HOME NEEDS

■ సిరి క్వాలిటీ ఇంటీరియర్ వర్క్స్ 25 సం. Exp. అన్ని రకాల ఫాల్ సీలింగ్ కబోర్డ్స్ మాడ్యులర్ కిచెన్ పెయింటింగ్ వుడ్ మార్బుల్ పాలిషింగ్ వాల్ పేపర్స్ మెష్, మెష్ డోర్స్ స్పేస్ హ్యాంగర్స్ CB ఆర్ట్స్. రాఘవరెడ్డి : 9848087754 [SCA24000413]

PERSONAL CARE

CHANGE OF NAME

■ I, Nagaram Krupa Jyothi W/o Nagaram Mahender have changed my name to ALAGANDULA KRUPA JYOTHI for all future purposes. [SCA2400432]

■ I, Keerthi Krishna Kankipati W/o. Gande Bharath Kumar R/o. Ameenpur, Sangareddy, Telangana 502032, shall be known as Gande Keerthi Krishna for all future purposes [HA-48208]

OLD AGE HOME

■ వృద్ధులు, NRI'S, విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి, దీర్ఘకాలిక మంచాన నున్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్. ఉప్పల్ & ECIL-కీసర రోడ్, చీర్యాల్ 'x' రోడ్, భోజన వసతితో. ఫోన్: 7981467036, 9391039990, 8074327715 [H-783357]

■ సూర్యతేజ హోంకేర్ : వృద్ధులకు, పేషెంట్ల సేవకు, బేబీకేర్, వంట/ఇంటి పనికి స్త్రీ/పు. కేర్ టేకర్స్ పంపగలము. 8309069400 [SCA24000396]

TOURS & TRAVELS

■ సాయిటూర్స్ Nov-2 అష్టగణపతులు, భీమ శంకర్, పర్లి వైద్యనాథ్ త్రయంబకేశ్వర్, షిరిడీ. Nov-10 కాశి 9 నిద్రలు అయోధ్య. Nov-26 కర్ణాటక టూర్. Dec-9 గుజరాత్ టూర్. 9848664831 [HA-1155]

Wanted

■ రియల్‌ఎస్టేట్ రంగంలో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న ప్రముఖ కం॥లో మార్కెటింగ్ చేయుటకు M/F కావలెను. జీతం+కమీషన్. 9700021777 [SCA24000450]

■ పెద్దాయనను చూసుకోవడానికి మగ మనిషి కావలెను. మంచి జీతం + వసతి కలదు. ఫోన్: 9848454499 / 8367679977 [H-783451]

■ అనుభవజ్ఞులైన ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్లు & కార్పెంటర్లు కావలెను. ఆకర్షణీయమైన వేతనం ఇవ్వబడును. భారత్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, మంగళ్‌పల్లి, ఇబ్రహీంపట్నం నందు ఉ.2 గం. నుండి సా.4.30 గం. వరకు సంప్ర॥ ఫోన్: 9963477871, 9963488553 [H-14735]

■ అర్జెంటుగా అకౌంటెంట్, సెక్యూరిటీ గార్డ్స్ మరియు డ్రైవర్స్ కావలెను. సంప్రదించండి. ఫోన్: 9392663777, 9246663777 [SCA2400438]

■ బేగంపేట్, పంజాగుట్ట, మాదాపూర్ కందుకూరు ఏరియాలకు సె॥గార్డ్స్ & కూకట్‌పల్లి ఆఫీస్ బాయ్ కావలెను. ఫోన్: 9177404382, 7675830044 [SCA2400437]

■ పనివారు కావలెను. Hyd, బెంగళూరులో ఉండి ఇంటి, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు కావలెను. ఫోన్: 9391912949, 040-40123376 [SCA24000427]

■ మధురానగర్ శారదా శారీస్ నందు కస్టమర్స్‌కు ఫోన్ చేయుటకు అనుభవం గల టెలికాలర్స్ కావలెను. ఫోన్: 9912641658, 7981582891 [SCA24000428]

■ ప్రముఖ కాలేజీలో & హాస్టల్‌లో పనిచేయుటకు వంట మాస్టర్స్, ఆయాలు, క్లీనింగ్ బాయ్స్ కావలెను. అబ్దుల్లాపూర్ మెట్టు, రామోజీ ఫిలిం సిటీ దగ్గర, HYD. ఫోన్: 7013995991 [HA-4416]

■ లేడీ పర్సనల్ అసిస్టెంట్ కావలెను. ఏజ్ : 30-35, ఏజ్ ట్రావెలింగ్‌కి సిద్ధం ఉండాలి. మంచి శాలరీ & అకామిడేషన్ ✆ 92461 09216 [B-4540]

■ అన్‌లోడర్స్ పురుషులు కావలెను. 8 గం॥ డ్యూటి, Age: 25-45 years ఆధార్‌కార్డ్, బ్యాంక్ పాస్‌బుక్ కావలెను. మంచిజీతం+ ESI +EPF కలవు ✆ 9100028528, 7396128206 [G-2185]

■ Waves వాటర్ ప్యూరిఫైర్, కం/కి సర్వీస్ టెక్నీషియన్స్, ఎగ్జిక్యూటివ్స్. Q: 10th పాస్/ఫెయిల్. జీతం : ESI, PF & కమీషన్. 8639064557 [SCA4000408]

■ టోలిచౌకిలో ఫంక్షన్ హాల్ కొరకు వాచ్‌మెన్ ఫ్యామిలీతో అర్జెంట్‌గా కావలెను. రూమ్ సౌకర్యము కలదు. సంప్రదించండి: 8919128445 [HA-14729]

■ ప్రముఖ కంపెనీలో వర్క్ చేయుటకు స్త్రీ, పురుషులు కావలెను. Qul: 10th - డిగ్రీ, Sal: 20K - 30 K మీ అడ్రస్ వాట్సప్ చేయగలరు. వర్క్ ఫ్రం హోం అవకాశం కలదు. 8121818692 [M-1185482]

■ ప్రముఖ VSR Services Office నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్, లేడీ రిసెప్షనిస్ట్-10, లేడీ బ్రాంచ్ మేనేజర్స్-10, లేడీ హెల్పర్స్ అర్జెంట్‌గా కావలెను. ఫ్రీ రూమ్, ఉచిత భోజనం ఫ్రీ, జీతం: 12,000/- నుండి 20,000/- వరకు, వయసు : 20-30 సం॥, Q : 10th - డిగ్రీ, ఫోన్: 99888 99988 [V-823373]

■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్‌లో వృద్ధులను, పేషెంట్లను చూసుకొనుటకు వర్కర్స్ /నర్సులు కావలెను. ఫ్రీ వసతి భోజనం. జీ : 18K. Ph: 9640258899, 9640468899 [HA-1381]

■ రియల్ ఎస్టేట్, రికవరీ, MLM, LIC, చిట్ ఫండ్ ఏజెంట్స్ స్త్రీ/పు పార్ట్‌టైం నెలకు 20,000/- నుండి 70,000/- వరకు సంపాదించుకోవచ్చును. ఫోన్: 9573277429 [HA-14829]

■ వంట, ఇంటి పని, పిల్లలను, పేషెంట్స్‌ని చూసుకోవడానికి, కేర్ టేకర్స్ పంపబడును. 6309807798 / 9121099519 స్త్రీ/పు వర్కర్స్ కావలెను [SCA24000380]

■ షిరిడీ సాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో నర్సులు, ఆయాలు, భార్యాభర్తలు, వార్డ్ బాయ్స్, కాంపౌండర్స్, సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. Ph: 9391036931, 9246585901 [HA-14726]

■ 20 సం॥లోపు యువకులు హెల్పర్లు (హౌస్‌కీపింగ్)గా కావలెను. (SSC, 12000/- PM) దిల్‌సుఖ్‌నగర్. ఫోన్: 9000779933 [HA-2938]

■ PVC డోర్లు, కప్‌బోర్డ్స్ చేయుటకు పని తెలిసిన కార్పెంటర్లు, హెల్పర్లు కావలెను. మూసారాంబాగ్. ఫోన్: 9963149933 [HA-2940]

■ హైదరాబాద్! మియాపూర్‌లో ప్రముఖ హాస్పిటల్‌కు హౌస్‌కీపింగ్ మగ+ఆడవారు మరియు GNM, B.Sc. నర్సులు 1సం. అనుభవంతో కావలెను. Ph: 9866984584 [HA-33078]

■ Wanted Electrician (Fresher / Exp.) Contact: SV Systems Kukatpally. Ph: 7036120636 [HA-2327]

■ Wanted Senior Faculties to Teach English & Economics at Sri Chandra College, Salaries are Upto 6 Lakhs Per Annum. Contact: 9052016313, 9666156313 Email ID: jobsatsrichandra@gmail.com [H-33157]

■ Wanted Primary EVS Teacher & P.E.T. Beside TKR College, LB Nagar, Ql: Degree Sal: 12-16k. Ph: 9618253290, 7680803231 [SCA2400431]

■ Wanted Sales & Distributor Co. Name :Narmada Foods Millet products : 9705696150 @ Hyd Website: narmadafoods.in [SCA2400443]

■ Wanted Female Telecallers, Office Work. Mahadev Cars At Hasthinapuram. Contact: 6304146819. [HA-14734]

■ Need HELPER in Tea shop @ Infosys, Pocharam. From 6am to 11am and 3pm to 11pm. Contact: 8008099945 [HA-27932]

■ TECHNICIANS (10th or Inter) From Hyderabad For Maruti Fire Services. Send resume 9440477249 or marutifireservices@yahoo.co.in [SCA24000416]

FACULTY TEACHERS

■ Wanted Vice Principal, Social, Eng, Phy-Bio Science, Pet, Telugu, Comp, 6-10th, English, Science 1-5th Class. Nadergul, Kongara Kalan. 8790190846, 8099093579 [HA-14732]

■ Graduate from B.Sc, Pharma for (Bio) Science V-X with Lab Activity, Attapur Notebook School, Sal:19K. Cont: 9959711549 [SCA2400441]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతిదానికీ ఓ రేటు!

- 'టాస్' పబ్‌లో అసాంఘిక కార్యకలాపాలు
- పోలీసుల దాడుల్లో వెలుగుచూసిన వైనం


పబ్‌లో పట్టుబడ్డ వారిని అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

బంజారాహిల్స్: పక్కన కూర్చుంటే రూ. 500.. మీద చెయ్యి వేస్తే రూ. 1000.. సరసాలు ఆడితే రూ. 1500.. అర్ధనగ్న నృత్యాలు చేస్తే రూ. 2,000.. ఇవీ బంజారాహిల్స్ రోడ్డు నెంబర్-3లో టేల్స్ ఓవర్ ద స్పిరిట్స్ (టాస్) పబ్‌కు వచ్చే కస్టమర్ల నుంచి పబ్ నిర్వాహకులు వసూలు చేస్తున్న ఫీజులు. అడ్డదారుల్లో డబ్బు సంపాదించాని అసాంఘిక కార్యకలాపాలుకు పాల్పడుతూ యువతులను ఎరగా వేసి యువకులను రెచ్చగొడుతున్న సదరు పబ్‌పై శుక్రవారం అర్ధరాత్రి టాస్క్‌ఫోర్స్ పోలీసులు, బంజారాహిల్స్ పోలీసులు దాడులు చేశారు. బంజారాహిల్స్ ఏసీపీ వెంకట్‌రెడ్డి ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. వివరాలివీ... టాస్ పబ్‌లో కొంతకాలంగా అమ్మాయిలను ఎరగా వేస్తూ అబ్బాయిలను ఆకర్షిస్తూ పెద్ద ఎత్తున మద్యం తాగేలా ప్రోత్సహిస్తూ అందినకాడికి దండుకుంటున్నట్లుగా పోలీసులకు ఫిర్యాదు అందాయి. దీంతో శుక్రవారం రాత్రి 12 గంటలకు ఈ పబ్‌పై పోలీసులు దాడి చేశారు. ఆ సమయంలో మద్యం మత్తులో ఊగిపోతున్న యువకులు, అర్ధనగ్న నృత్యాలతో యువతులు, అధిక శబ్దంతో డీజే, పబ్ ఆవరణ అంతా ఒక రకమైన మత్తుతో ఊగిపోతుండటాన్ని పోలీసులు గమనించారు. మొత్తం 100 మంది యువకులను అదుపులోకి తీసుకుని వీరందరికీ నోటీసులు ఇచ్చి పంపించారు. మరో 42 మంది యువతులను అదుపులోకి తీసుకుని విచారించగా అందులో 10 మంది యువతులు ఇలాంటి కేసుల్లోనే గతంలో రెండు మూడు పబ్‌ల్లో పట్టుబడ్డట్లు తేల్చారు. 32 మంది యువతులకు నోటీసులు ఇచ్చి 10 మంది యువతులను అరెస్టు చేశారు. అలాగే పబ్ యజమానులు ఉప్పల్‌కు చెందిన డింగి బలరామ్‌గౌడ్, జగద్గిరిగుట్టకు చెందిన డింగి శ్రీనివాస్‌గౌడ్, మేనేజర్ అలీం, బార్ టెండర్ రామకృష్ణ, డీజే ప్లేయర్ ఆసిఫ్, బౌన్సర్లు ఆరీఫ్, అబ్దుల్ సమీ, యూసఫ్ ఖాసీంఖాన్, సయ్యిద్ షాహిద్‌లపై సెక్షన్ 294, 290, 420, 188, 268, 120 (బి), 70 (బి) కింద క్రిమినల్ కేసులు నమోదు చేశారు. పబ్ యజమానులు బలరాంగౌడ్, శ్రీనివాస్‌గౌడ్‌లు పరారీలో ఉండగా వీరిద్దరి కోసం పోలీసు బృందాలతో గాలింపు చేపట్టారు. మిగతా ఏడు మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

ఓయూలో సైక్లింగ్ పోటీలు ప్రారంభం



ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ క్యాంపస్ సైక్లింగ్ స్టేడియంలో 9వ రాష్ట్ర చాంపియన్‌షిప్ పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. హైదరాబాద్ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాల బాలికల విభాగాల్లో జరిగిన పోటీలకు రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలకు చెందిన 150 మంది క్రీడాకారులు హాజరయ్యారని నిర్వాహకులు తెలిపారు. తొలిరోజు 14, 16, 18 సంవత్సరాల బాల, బాలికల విభాగాలలో విజేతల పేర్లను ప్రకటించారు. 14 సంవత్సరాల బాలుర 500 మీటర్ల టైంట్రాయల్లో తొలి రోజు విజేతలు అమిత్ కుమార్, హరియత్, కార్తీక్, బాలికలు శాస్త్ర, ఎస్.వైష్ణవి, ఆకర్ష, 16 ఏళ్ల బాలుర పోటీల్లో సి.హెచ్.సాయికుమార్, పుమిత్ తన్విషిక్, 18 ఏళ్ల బాలుర విభాగంలో డారెన్ మూరన్, వరుణ్ రెడ్డి, పురుషుల విభాగంలో అరబ్ సింగ్, జాన్, గణేష్, బాలికల విభాగంలో రమ్య, సౌమ్య విజేతలుగా నిలిచినట్లు తెలంగాణ సైక్లింగ్ అసోసియేషన్ బాధ్యులు పాండు జాదవ్, రమేష్ బాబు వెల్లడించారు. కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా సైక్లింగ్ బాధ్యులు దత్తాత్రేయ, రాష్ట్ర అధ్యక్షుడు మల్లారెడ్డి, కార్యదర్శి విజయకాంతా రావు, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు దిలీప్ పాల్గొన్నారు.

8 మంది పోలీసు అధికారులకు పోస్టింగ్

సాక్షి, సిటీబ్యూరో: హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎనిమిది మంది పోలీసుల అధికారులను బదిలీ చేశారు. చిక్కడపల్లి ఎస్‌హెచ్‌ఓ సీతారామయ్యను ఎస్‌బీ హైదరాబాద్‌కు బదిలీ చేశారు. బానోతు రాజునాయక్‌కు చిక్కడపల్లి ఎస్‌హెచ్‌ఓగా పోస్టింగ్ ఇచ్చారు. తేజావత్ శ్రీశైలం నాయక్‌ను దమ్మాయిగూడ డీఐగా, చంద సైదులును డీఐ ఖైరతాబాద్‌గా, డి.వెంకటేష్‌ను ఐజీపీ మల్టీజోన్‌కు, ఎస్.రామకృష్ణను ఎస్‌బీ హైదరాబాద్‌కు, ఖలీల్ పాషాను సెంట్రల్‌జోన్ టాస్క్‌ఫోర్స్‌కు బదిలీ చేశారు.

డబ్బు కోసం నానమ్మను హత్య చేసిన మనవడు


బాలమ్మ (ఫైల్)


నిందితుడు ప్రశాంత్

మేడ్చల్‌రూరల్: అవసరాలకు డబ్బులు ఇవ్వడం లేదనే కోపంతో మద్యం మత్తులో ఉన్న మనవడు నానమ్మను కొట్టి చంపిన ఘటన మేడ్చల్ మండలం రావల్‌కోల్ గ్రామంలో చోటు చేసుకుంది. మేడ్చల్ పోలీసులు, స్థానికుల సమాచారం మేరకు... గ్రామానికి చెందిన బండెల బాలమ్మ(65) కుమారుడు మధు, కుటుంబ సభ్యులతో కలిసి ఉంటుంది. కుమారుడు మధు, లక్ష్మి దంపతులకు ముగ్గురు కూతుళ్లు, ఒక కుమారుడు ప్రశాంత్(21) సంతానం. బాలమ్మ తన పేరుపై ఉన్న భూమిని ఏడాది క్రితం అమ్మడంతో డబ్బులు వచ్చాయి. వచ్చిన డబ్బులలో తన ఇద్దరు మనవరాళ్ల పెళ్లిళ్ల కోసం ఖర్చు చేయగా మరికొంత డబ్బును మూడవ మనవరాలి పెళ్లి కోసం బ్యాంకులో డిపాజిట్ చేసింది. భూమి అమ్మగా వచ్చిన డబ్బులు మనవరాళ్లకు ఇచ్చినట్లుగా తాను బైక్ కొనేందుకు ఇవ్వాలని మనవడు ప్రశాంత్ కొంతకాలంగా బాలమ్మను వేధిస్తున్నాడు. ఏ పని చేయకుండా జులాయిగా తిరిగే ప్రశాంత్ మద్యానికి బానిసగా మారి తనకు డబ్బులు అవసరం ఉన్నప్పుడు నానమ్మతో గొడవకు దిగేవాడు. దీంతో బాలమ్మ తనకు వచ్చే పెన్షన్ డబ్బులో మనవడికి కొంత ఇచ్చేది. ఇలా నిత్యం డబ్బుల కోసం ప్రశాంత్ నానమ్మను వేధిస్తుండటంతో గత శుక్రవారం అతడి అక్కలు ఇంటికి వచ్చి మందలించారు. రోజూ తాగి వచ్చి గొడవ చేస్తే బైక్ కొనడానికి డబ్బులు ఎందుకు ఇస్తుందని, ఏదైనా పనిచేసుకోవాలని సూచించి వెళ్లిపోయారు. అనంతరం ప్రశాంత్ మద్యం సేవించి ఇంటికి వచ్చి మరోమారు నానమ్మతో డబ్బుల విషయంలో గొడవకు దిగాడు. మత్తులో ఉన్న మనవడు కోపంతో నానమ్మ తలను పట్టుకుని గొడకు కొట్టడంతో తీవ్ర రక్తస్రావమై బాలమ్మ స్పృహ కోల్పోయి పడిపోయింది. అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో నిందితుడు ప్రశాంత్ తల్లి లక్ష్మికి తాను నానమ్మను కొట్టానని, ఆమెకు రక్తస్రావం అవుతుందని తెలిపాడు. దీంతో ఆమె బాలమ్మ ఉండే గదికి వెళ్లి చూసి అంబులెన్స్‌కు ఫోన్ చేయాలని స్థానికులకు తెలిపింది. బాలమ్మను పరిశీలించి మరణించినట్లు నిర్ధారించుకుని మనవడి దాడి కారణంగా మరణించినట్లు పోలీసులకు సమాచారం ఇచ్చారు. బాలమ్మపై దాడికి పాల్పడిన మనవడు ప్రశాంత్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

టీజీవోస్ జిల్లా అధ్యక్షుడిగా కృష్ణ యాదవ్

సాక్షి, సిటీబ్యూరో: తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడిగా ఎం.బి.కృష్ణ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నాంపల్లిలోని టీజీఏ భవన్‌లో రాష్ట్ర అధ్యకుడు ఏలూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎన్నికలను నిర్వహించారు. సహాధ్యక్షుడిగా ఆశన్న, కార్యదర్శిగా మహ్మద్ అబ్దుల్ ఖాదర్, ఉపాధ్యక్షులుగా డా.ఎస్.సురేందర్, రాజేందర్, ఎం జులారెడ్డి, సహ కార్యదర్శులుగా మహ్మద్ గౌస్, శ్రీరామ్, డా.సునీత జోషి, కోశాధికారిగా ఎం.వి.రమణ, కార్యనిర్వాహక కార్యదర్శిగా పూనం, ప్రచార కార్యదర్శిగా మంచాల రవీందర్, కార్యాలయ కార్యదర్శిగా గోపాలకృష్ణ, సాంస్కృతిక కార్యదర్శిగా డా.రమేష్, క్రీడా కార్యదర్శిగా డా. సందీప్ కుమార్, కార్యవర్గ సభ్యులుగా శ్రవణ్ కుమార్ రెడ్డి, జె.నర్సింగరావు, బి.శ్రవణ్ కుమార్ గౌడ్, పావని ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి సహదేవ్, సహాయ అధికారి టి.లక్ష్మణ్‌గౌడ్ ప్రకటించారు.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
CFB, హైదరాబాద్

అనుబంధం-1 CFB/HYD/2024-25/301 తేది : 05.10.2024 ప్రదేశం : హైదరాబాద్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద ప్రకటన.
(రిజిస్టర్డ్ పోస్ట్ అక్నాలెడ్జ్‌మెంట్ ద్వారా)

దిగువ వారికి, మెసర్స్ సన్‌బిల్ట్ ఎలిమెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (రుణగ్రహీత), నమోదిత కార్యాలయం: 1. యూనిట్ బి1, మొదటి అంతస్తు, ప్లాట్ నం.106, రోడ్ నం.18, ప్రశాంత్‌నగర్, జూబ్లీహిల్స్, హైదరాబాద్ - 500 110, తెలంగాణ. 2. ప్లాట్ నం.403, ఇ.నం. 6-3-249/6, అల్‌ఖైజర్ ప్లాజా, రోడ్ నం.1, బంజారాహిల్స్, హైదరాబాద్-500 034.

మెసర్స్ సన్‌బిల్ట్ ఎలిమెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (రుణగ్రహీత), ఫ్యాక్టరీ చిరునామా : సర్వే నం. 83/8/A, 83/8/E, 83/8/U, 83/8A, 83/8UU1, వెలిజర్ల-I గ్రామం, ఫరూఖ్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ.

శ్రీ మొహిసిన్ ఖాన్ (డైరెక్టర్ మరియు గ్యారంటార్), తండ్రి శ్రీ అబ్దుల్ ఖయ్యాంఖాన్, క్వార్టర్ నం. 8, మినిస్టర్స్ బంగ్లా, కుందన్‌బాగ్, బేగంపేట్, హైదరాబాద్-500 016, తెలంగాణ.

శ్రీమతి షాజియా పర్వీన్ (డైరెక్టర్ మరియు గ్యారంటార్), భర్త శ్రీ మొహిసిన్ ఖాన్, క్వార్టర్ నం. 8, మినిస్టర్స్ బంగ్లా, కుందన్‌బాగ్, బేగంపేట్, హైదరాబాద్-500 016, తెలంగాణ.

1) శ్రీమతి ఓరుగంటి ప్రణీత (డైరెక్టర్ మరియు గ్యారంటార్), భర్త శ్రీ రమేష్ ఓరుగంటి, ఇ.నం. 3-4-746, నం.13, సిటిబి క్వార్టర్, నారాయణగూడ, హైదరాబాద్-500 027.
2) శ్రీమతి ఓరుగంటి ప్రణీత, భర్త శ్రీ రమేష్ ఓరుగంటి, ఇ.నం. 3-4-746.

1) శ్రీ మాచిరాజు మాధవ వాసు (డైరెక్టర్ మరియు గ్యారంటార్), తండ్రి లేటు శ్రీ ఎం. కేశవరావు (డైరెక్టర్ మరియు గ్యారంటార్), ప్లాట్ నం.1, ఇ.నం. 24-21/4, శ్రీ సాయి నగర్, లోతుకుంట, సికింద్రాబాద్, తెలంగాణ-500 015.
2) శ్రీ మాచిరాజు మాధవ వాసు, ఇ.నం. 1-24-387, శ్రీ సాయి నగర్ కాలనీ, సింహారావు రోడ్, లోతుకుంట, అల్వాల్, సికింద్రాబాద్-500 017.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద ప్రకటన.

1) మీ అభ్యర్థన మేరకు రూ. 7,34,00,000.00 (ఏడు కోట్ల ముప్పై నాలుగు లక్షల రూపాయలు మాత్రమే) పూర్తి మొత్తం కొరకు వివిధ రుణ పరిమితులను మేము మీకు మంజూరు చేశాము.

[illegible]

సెక్యూర్డ్ అస్తులను విడిపించుకోడానికి లభ్యమయ్యే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షను 13లోని ఉప-సెక్షను (8) నిబంధనలను మీరు గమనించవలెను.

తేది : 20.10.2024
ప్రదేశం : హైదరాబాద్

సం/- అధీకృత అధికారి
సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

